క్లుప్తంగా

లలితాంబకు మంత్రి అంబటి పరామర్శ



సత్తెనపల్లి: పట్టణంలోని గుంటూరు రోడ్డులో ఉన్న సనారీ వీర బ్రహ్మేంద్ర ఆశ్రమం వంశ పారంపర్యం మఠాధిపతి, , దర్మకర్త చింతాడ లలితాంబ మాతాజీని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సోమవారం పరామర్శించారు. వృద్ధాప్య సమస్యలతో డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ గజ్జల వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమెను పలకరించారు. ఆశ్రమ బాధ్యులకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పూర్తి ఆరోగ్యంతో తిరిగి కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీ నాయకులు సూరిబాబు, లింగారెడ్డి, పురుషోత్తమరావు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం



సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కో–ఆప్షన్ మెంబరు షేక్ మౌలాలి అన్నారు. నరసరావుపేటకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ అబ్దుల్ మస్తాన్ ఆటోనగర్‌లో సోమవారం స్థానిక ముస్లింలతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థి అంబటి రాంబాబును అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు. ఐదవ వార్డు కౌన్సిలర్ సయ్యద్ సలీమ్, వైఎస్సార్ సీపీ నాయకులు గుంటూరు మేస్త్రి షేక్.జానీ, పెద్దింటి నాగేశ్వరరావు, హుస్సేన్ మేస్త్రి, బేతపూడి నన్నే, ఇస్మాయిల్, పఠాన్ హాజీబుడా, ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి తదితరులు ఉన్నారు.

ఒంటిపూట బడులు ప్రారంభం

సత్తెనపల్లి: వేసవి తీవ్రత దృష్ట్యా పాఠశాలలకు ఒంటిపూట బడులు సోమవారం నుంచి నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 7:45 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే పాఠశాల తరగతులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఎన్నికల సిబ్బందికి బీమా సౌకర్యం కల్పించాలి



అమరావతి: ఎన్నికల విధుల్లోని సిబ్బందికి కోటి రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని ఎస్టీయూ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం కోటేశ్వరావు కోరారు. సోమవారం స్థానిక జేబీ స్కూల్‌లో జరిగిన ఎస్టీయూ డి మండల శాఖ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. కుంభా సాంబశివరావు అధ్యక్షత వహించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ జెడ్పీపీఎఫ్ షెడ్యూల్స్‌ను సకాలంలో అందించాలని, ఏపీజీఎల్ఐ బాండ్సును అందరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి సాంబశివరావు ప్రసంగించారు. మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. గౌరవాధ్యక్షుడిగా దాసరి కోటేశ్వరరావు, అధ్యక్షుడిగా ఎ.ఆనందరావు, ఉపాధ్యక్షుడిగా ఎస్కే జావేద్, కార్యదర్శి కుంభా సాంబశివరావు, ఆర్థిక కార్యదర్శి కె.అంకాలు, సహాయ కార్యదర్శి షేక్. ఖైరున్నిసా, మహిళా కార్యదర్శి అ.వేణుకుమారి ఎన్నికయ్యారు. ఈ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు



ముప్పాళ్ల: రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో అదనపు బలగాలు సోమవారం కవాతు నిర్వహించాయి. ఇరుకుపాలెం, మాదల, పలుదేవర్లపాడు, నర్నేపాడు గ్రామాల్లో కేంద్ర అదనపు బలగాలు 45 మంది సిబ్బందితో రూరల్ సీఐ పి.రాంబాబు , ముప్పాళ్ల ఎస్ఐ హజరతయ్య ఆధ్వర్యంలో ముప్పాళ్ల పోలీసు సిబ్బందితో పాటుగా సీఐఎస్ఎఫ్ 981వ బెటాలిన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి పథంలో కంకణాలపల్లి

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్న మాట ఎంత నిజమో.. అభివృద్ధి విషయంలో గ్రామాలు ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి అనేది అంతే వాస్తవం. గుంతల రోడ్లు, వీధుల్లో ప్రవహించే మురుగు, శిథిలావస్థలో పాఠశాలలు దర్శనమిచ్చేవి. కానీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 2009 నుంచి గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేయడంతో ఈ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గ్రామ సచివాలయం, ఆర్బీకే, పాఠశాలల ఆధునీకరణ, సీసీ రోడ్లు, డ్రెయినేజీలతో ప్రతి గ్రామం అభివృద్ధికి చిరునామా అయ్యింది. అలాంటి ఓ పంచాయతీనే కంకణాలపల్లి. గత ఐదేళ్లలో గ్రామంలో రూ.3.62 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.22 కోట్ల సంక్షేమ పథకాలు అందాయంటే అది రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న దార్శనికతకు నిదర్శనం.



కంకణాలపల్లిలో జరిగిన అభివృద్ధి పనులు: 12. వెచ్చించిన నిధులు: రూ.3.62 కోట్లు.
సచివాలయ పరిధిలో డీబీటీ లబ్ధిదారులు: 5,171. నాన్ డీబీటీ లబ్ధిదారులు: 1,771
అందిన మొత్తం లబ్ధి: రూ. 22,07,56,476లు.

- గ్రామంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం
- రూ.3.62 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ. 22.07 కోట్ల సంక్షేమ ప్రయోజనం

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండల పరిధిలోని కంకణాలపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. ఈ పంచాయతీలో వెన్నా దేవి, వావిలాల నగర్ శివారు గ్రామాలుగా ఉన్నాయి. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో.. గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజల ముంగిటకే పాలన తీసుకొచ్చారు. అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమయ్యాయి. నూతన భవనాలు, సీసీ రోడ్లతో గ్రామం కళకళలాడుతోంది.



సచివాలయం



నిర్మాణంలో పాఠశాల భవనం



గ్రామంలో నిర్మించిన సైడ్ డ్రెయిన్

అభివృద్ధికి ప్రాధాన్యం



మా గ్రామం సత్తెనపల్లి పట్టణానికి దగ్గరలోనే ఉంది. గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. సంక్షేమ పథకాలతో గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయి. సచివాలయం, ఆర్బీకే పక్కా భవనాలు నిర్మాణమయ్యాయి. ఇంటి వద్దకే వైద్యులు వచ్చి చికిత్స చేస్తున్నారు.

– చెరుకూరి వన్నూర్, సర్పంచ్, కంకణాలపల్లి

అభివృద్ధిలో దూసుకుపోతుంది



రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి, పేదల విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చికంది. గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్నా సత్తెనపల్లి వెళ్లాల్సి వచ్చేది. నేడు సచివాలయంలో గంటల వ్యవధిలోనే ఇస్తున్నారు.

– గొడుగుల సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నేత, కంకణాలపల్లి



బీటీ రోడ్డు

అభివృద్ధి పనులు ఇలా..

- రూ.3.62 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ. 4.28లక్షలతో కచ్చా కాలవలు.
- రూ.18.06 లక్షలతో సిమెంట్ కాలువలు.
- రూ.1.30 లక్షలతో ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మతులు.
- రూ.4.58 లక్షలతో సిమెంట్ రోడ్లు.
- రూ.11.5 లక్షలతో చెరువు పూడిక తీత.
- రూ.40 లక్షలతో సచివాలయ భవనం.
- రూ. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం.
- రూ.లక్షతో ఎస్‌డబ్ల్యూ పీసీ షెడ్డు వద్ద వాచ్మెన్ షెడ్, నాడెప్పులు ఏర్పాటు.
- రూ. 30.40 లక్షలతో రైల్వే ట్రాక్–కంకణాలపల్లి బీటీ రోడ్డు నిర్మాణం.
- రూ. 96 లక్షలతో నాడు–నేడు ఫేజ్–2లో జెడ్పీ ఉన్నత పాఠశాల ఆధునికీకరణ.
- రూ. 20లక్షలతో పురోగతిలోని సిమెంట్ కాలవలు.
- రూ.17.50 లక్షలతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం నిర్మాణానికి అడుగు.
- రూ. 96 లక్షలతో జలజీవన్ నిధులు మంజూరు.

గ్రామ వివరాలు

గ్రామం పేరు:	కంకణాలపల్లి
గ్రామ విస్తీర్ణం:	1,786 ఎకరాలు
కుటుంబాలు:	434
జనాభా:	1,601
పురుషులు :	806
మహిళలు:	795
ఓటర్లు:	1,262
పురుషులు:	622
మహిళలు:	640
గ్రామం పేరు: వెన్నాదేవి	
కుటుంబాలు:	434
జనాభా :	1,859
పురుషులు :	934
మహిళలు:	925
ఓటర్లు:	1,664
పురుషులు:	824
మహిళలు:	840

కంకణాలపల్లి సచివాలయ పరిధిలో.. డీబీటీ, నాన్‌డీబీటీ లబ్ధి ఇలా...

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	380	1,63,50,432
జగనన్న విద్యా దీవెన	277	96,71,665
జగనన్న వసతి దీవెన	201	35,85,600
రైతు భరోసా	422	2,18,76,000
క్రాప్ ఇన్సురెన్స్	41	3,65,235
సున్నా వడ్డీ పంట రుణాలు	109	3,76,678
ఇన్‌పుట్ సబ్సిడీ	07	45,280
వైఎస్సార్ పెన్షన్ కానుక	591	5,53,83,250
వైఎస్సార్ చేయూత	234	1,08,56,250
ఆసరా	674	3,37,75,519
సున్నావడ్డీ	740	15,66,145
కాపు నేస్తం	29	12,30,000
ఈబీసీ నేస్తం	71	20,55,000
కళ్యాణమస్తు	1	1,00,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	181	63,17,842
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	127	7,26,550
హౌసింగ్	41	37,02,795
వైఎస్సార్ బీమా	10	11,20,000
వాహన మిత్ర	24	6,80,000
చేదోడు	8	2,20,000
కోవిడ్ అసిస్ట్	975	9,75,000
జగనన్నతోడు(వడ్డీ)	28	15,545
మొత్తం	5171	17,09,94,786
నాన్ డీబీటీ లబ్ధి..		
ఇళ్ల స్థలాలు	79	1,94,34,000
విద్యాకానుక	196	13,91,992
ట్యాబ్‌లు	36	4,75,992
జగనన్న తోడు(రుణం)	97	18,06,043
జగనన్న గోరుముద్ద	205	20,30,935
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	216	40,45,680
బియ్యం కార్డులు	942	2,05,77,048
మొత్తం	1,771	4,97,61,690
డీబీటీ+నాన్‌డీబీటీ మొత్తం	6,942	22,07,56,476

చిత్తశుద్ధితో పనిచేశాం..

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని చిత్తశుద్ధితో నెరవేర్చామని, దీంతో ఇంటింటికి తిరిగి ఓటు వేయమని అడుగుతున్నట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. కంచుబోడు తుండాకు చెందిన గిరిజన సుగాలీలు ఆదివారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు మొత్తం వైఎస్సార్ సీపీ వైపే ఉన్నాయని ఎమ్మెల్యే నంబూరు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించామని, నిరుపేదలంతా వైఎస్సార్ సీపీ వైపు చూస్తున్నారన్నారు. స్థానిక బాణావతు రంగానాయక్, బాణావతు కృష్ణానాయక్, ముఖ్య దేవోజీనాయక్, మూడావతు యల్లమందనాయక్, గుగులోతు వసంతనాయక్ తమ కుటుంబాలతో సహా వైఎస్సార్ సీపీలో చేరారు. మళ్లీన జగనన్నను సీఎంగా చేసుకుంటామని, అనిల్ అన్న, శంకరన్నను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగసాని బాబు, మాదిపాడు ఎంపీటీసీ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



పెదకూరపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ ఎన్నికల అధికారి కందుల శ్రీరాములు అన్నారు. సోమవారం పెదకూరపాడులోని ఆర్వో కార్యాలయంలో నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి పాటించాలని కోరారు. మత, కుల పరమైన వ్యాఖ్యలు చేయరాదన్నారు. నిత్యం ఎంసీసీ, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సమావేశాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. ఓటర్లు సామాజిక బాధ్యతగా అధికారులకు ప్రలోభాలపై సమాచారం ఇవ్వలన్నారు. తహసీల్దారు ప్రభాకరరావు పాల్గొన్నారు.

నేడు ఎంపీ అభ్యర్థి అనిల్ పర్యటన

వినుకొండ (నూజండ్ల): వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డా. అనిల్ కుమార్ యాదవ్, బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి పాల్గొంటున్నట్లు కార్యాలయం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ప్రచారం మంగళవారం సాయంత్రం 4 గంటలకు వినుకొండ రూరల్ కోటప్ప నగర్ గ్రామం మీదుగా పెదకంచెర్ల, ఏనుగుపాలెం, పిట్టంబండ, ఉమ్మడివరం, నాగులవరం, గోకనకొండకు చేరుకుంటుందన్నారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు.

సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ఆర్డీఓ, ఎన్నికల అధికారి మురళీకృష్ణ

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సత్తెనపల్లి ఆర్డీవో, ఆర్వో వి.మురళీకృష్ణ కోరారు. పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. అన్ని ప్రాంతాల్లో రాజకీయ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలను పూర్తిగా తొలగించడం జరుగుతుందన్నారు. రాజకీయ నాయకుల చిత్రపటాలు, హోర్డింగులు తొలగించడానికి 24 గంటల సమయం ఉందన్నారు. ప్రైవేట్ ప్రదేశాల్లో హోర్డింగులు, ప్రచార చిత్రాలు గుర్తించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. వలంటీర్లకు ఎన్నికల్లో ఎలాంటి విధులు లేవన్నారు. ఎక్కడైనా వారి భాగస్వామ్యం ఉన్నట్లు ఫిర్యాదులు వస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజుపాలెం మండలం రెడ్డిగూడెంలో చీరల పంపిణీ ప్రస్తావించగా దానిపై విచారణ జరుగుతుందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఆయన వివరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, సత్తెనపల్లి తహసీల్దారు సీహెచ్ ఉష, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

• డోంట్ కేర్!





వెల్లటూరులో..



సంగీనీడుపాలెంలో..

ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌ను ప్రకటించారు. ఎన్నికల నిబంధనలు పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చాయి. అయినప్పటికీ గ్రామాల్లో రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ పార్లమెంటుకు పోటీచేసే రాజకీయపార్టీలకు ఫ్లెక్సీలు పూర్తిగా తొలగించదటంతో పాటు ఆయా పార్టీల రాజకీయ నాయకులకు చెందిన విగ్రహాలకు పూర్తిగా మాస్క్ వేయాల్సి ఉంది. పలు గ్రామాల్లో రాజయపార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, ఆయా పార్టీలు ప్రజలకిచ్చిన సంక్షేమ పథకాలు వంటి బోర్డులు దర్శనమిస్తున్నాయి. మండలంలోని వెల్లటూరు, సంగీనీడు పాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న తొలగించకపోవడంతో ప్రజలు ఆశ్చర్యం వక్తం చేస్తున్నారు. –బొల్లాపల్లి

కస్తూర్బా గాంధీ విద్యాలయానికి పుస్తకాల విరాళం



పుస్తకాలు వితరణ చేస్తున్న శివబాబు

నరసరావుపేట ఈస్ట్: పెదచెరువులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో శ్రీనాథ సాహితీ పరిషత్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి జహీరాబాద్‌కు చెందిన డాక్టర్ శివబాబు పుస్తకాలను విరాళంగా అందచేశారు. పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి సోమవారం పుస్తకాలను విద్యాలయం ప్రిన్సిపల్ ప్రమీలారాణికి అందచేశారు. నీతి కథలు, మహనీయుల జీవిత చరిత్రలు, జనరల్ నాలెడ్జి పుస్తకాలను అందచేసినట్టు చినరామిరెడ్డి తెలిపారు. కాగా అద్దంకి చెందిన జ్యోతి చంద్రమౌళి పాఠశాలను సందర్శించి పుస్తకాలను విరాళంగా అందించేందుకు హామీ ఇచ్చినట్టు తెలిపారు.

అదృశ్యంపై కేసు నమోదు

మాచర్ల: స్థానిక పీడబ్ల్యూడీ కాలనీ వాసి గనిపల్లి మరియదాసు మార్చి 1న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఆయన కుమారుడు అర్బన్ పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలో లస్కర్ ఉద్యోగం చేస్తున్న గనిపల్లి మరియదాసు అదృశ్యం పై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు అర్బన్ సిఐ పి శరత్ బాబు వెల్లడించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వీఆర్వోకు షోకాజ్ నోటీస్

కారెంపూడి: కారెంపూడి మండలం ఒప్పిచర్ల వీఆర్వో బి.కోటేశ్వరరావుకు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు పల్నాడు జిల్లా జేసీ శ్యాంప్రసాద్ సోమవారం విలేకర్లకు తెలిపారు. ఆయన తన వాట్సాప్‌లో స్టేటస్‌గా ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన ఫొటో పోస్ట్ చేయడంతో అందిన ఫిర్యాదు మేరకు వీఆర్వోకు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల నియమావళిని ప్రజల్లోకి అధికారులు తీసుకెళ్లడంతో పాటు నియమ నిబంధనల అమలుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఎన్నికల నియమాలను తప్పక పాటించాలని జేసీ శ్యాంప్రసాద్ కోరారు.

గేట్ ఫలితాల్లో లైమ్ సీటీ విద్యార్థి ప్రతిభ

పిడుగురాళ్ల: జాతీయ స్థాయిలో లైమ్‌సిటీ విద్యార్థి ప్రతిభ సాధించాడు. జాతీయ స్థాయిలో నిర్వహించిన గేట్ పరిక్ష ఫలితాల్లో పిడుగురాళ్ల(లైమ్‌సిటీ) పట్టణానికి చెందిన వేములూరి కార్తికేయ 27వ ర్యాంక్ సాధించి ప్రతిభను కనబరిచారు. గత ఏడాది చివర్లో గేట్ 2024 పరీక్షలు రాశాడు. డేటా సైన్సు విభాగంలో జాతీయ స్థాయిలో గేట్‌లో ఈ ర్యాంక్ సాధించాడు. గతంలో జేఈఈలోను ప్రతిభ కనబరిచి సూరత్ ఎన్ఐటీలో బీటెక్ పూర్తి చేశాడు. ఇప్పుడు గేట్‌లో మంచి ర్యాంక్ సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

కంటి చూపును పరిరక్షించుకోవాలి

చిలకలూరిపేట: వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని కంటి చూపును పరిరక్షించుకోవాలని ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ చిలుకూరి శ్రీరామమూర్తి చెప్పారు. మండలంలోని మురికిపూడి గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం కంటే ప్రస్తుతం ఎన్నో ఆధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చిన కారణంగా ఆపరేషన్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 364 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 63 మందిని ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు. గతంలో ఆపరేషన్లు చేయించుకున్న 250 మందికి కళ్లజోళ్ల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చింతన్, డాక్టర్ కమల, క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకటరావు, కార్యదర్శి ఆళ్ల వేమన రెడ్డి, సభ్యులు తోటకూర వెంకట నారాయణ, కారుమంచి శివరావు, గళ్లా సాంబశివరావు, గోగినేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోగికి వైద్యుడే దేవుడు..




డాక్టర్ రవివర్మను సత్కరిస్తున్న వైద్యులు

పెదకూరపాడు: ప్రేమతో ఆదరించి, మెరుగైన వైద్యం అందిస్తే.. వైద్యులను రోగులు గుండెల్లో పెట్టుకుని చూస్తారని పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ గుంటూరు రవివర్మ అన్నారు. రవివర్మ పదోన్నతిపై చిలకలూరిపేట ఏరియా వైద్య శాలకు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి శ్రీనివాసరావు బదిలీపై వెళ్లారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వారికి సన్మానం నిర్వహించారు. డాక్టర్ రవివర్మ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు పేదలకు వైద్య సేవలు అందించడం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యమన్నారు. రోగిని ప్రేమతో ఆదరించి వారికి సేవలు అందించాలన్నారు. పెదకూరపాడు సీహెచ్‌సీ అభివృద్ధికి తోటి సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. ఇన్‌చార్జి సూపరడెంట్ డాక్టర్ విద్యా మాట్లాడుతూ వైద్యునిగా, సూపరింటెండెంట్‌గా సీహెచ్‌సీ అభివృద్ధికి డాక్టర్ రవివర్మ ఎంతో కృషి చేశారన్నారు. రోగులకు, వైద్యుల సంధానకర్తగా వ్యవహరించిన తీరుతో వైద్యశాల అభివృద్ధిలో నడుస్తోందన్నారు. ఆయన హయాంలో రూ.8.30 కోట్లతో నూతన వైద్యశాల నిర్మించినట్లు తెలిపారు. ఆయన బాటలో నడిచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శ్రీనివాసరావు, డాక్టర్లు చైతన్య, సూనియా, రమేష్, ఆశీర్వాదం, భాగ్యశ్రీ, జాన్ కోసీ, రూప, వైద్య సిబ్బంది దుర్గాభవాని, పార్మసిస్ట్ లక్ష్మి, ఎల్టీ శ్రీలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు

సీఐ సురేంద్రబాబు



ముత్యాలంపాడులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

దాచేపల్లి : సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని సీఐ ఎ.సురేంద్రబాబు అన్నారు. మండలంలోని ముత్యాలంపాడు, తంగెడ గ్రామాల్లో సోమవారం పోలీస్ బలగాలతో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పిస్తున్నామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయవద్దని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సందర్భంగా డబ్బులు, వస్తువులు పంపిణీ చేయటం ఎన్నికల నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులకు సహకరించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దాసరి శివనాగరాజు, జి.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.